సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 09 నవంబర్ 2024 : పేజీలు 8

# అన్నమయ్య జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలని వినతి



సుండుపల్లె మేజర్ న్యూస్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సరైనవేకంగా అడుగులు వేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సిద్ధిక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధిక్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కూడా పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్న వించామన్నారు. జిల్లాలో యువత ఉపాధి అవకాశాలు లేక విదేశాలకు వలస వెళుతున్నారని, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరిగితే ఉపాధి అవకాశాలు యువతకు బాగా పెరుగుతాయని, తద్వారా వలసల సంఖ్య బాగా తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

# రైతాంగానికి సాగునీరు అందేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్: రైతులకు సాగునీరు అందించి పంటలు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో జిల్లాలో నీటి లభ్యత, సాగునీటి పంపిణీ, తాగునీటి సరఫరాపై నీటిపా రుదలశాఖ, వ్యవసాయ శాఖ,

5లో

## సోషల్ మీడియా కార్యకర్త

# వర్ర రవీందర్ రెడ్డి అరెస్ట్..?



కడప క్రైమ్, మేజర్ న్యూస్: వైసీపీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్త వర్ర రవీందర్ రెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రం కర్నూలు- మహబూబ్నగర్ మార్గంలో పోలీసులు వల పని పట్టుకున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితంలో పులివెందులలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడికి వెళ్లి వర్ర రవీందర్ రెడ్డిని అదుపులోకి తీసుకుని కడప స్టేషన్‌కు తరలించారు. కడప స్టేషన్ లో రవీందర్ రెడ్డి కి 41 నోటీసులు ఇచ్చి పోలీసులు వదిలేసినట్లుచర్చ సాగింది. ఇదిలా ఉండగా మాజీ సీఎం జగన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా రవీందర్ రెడ్డికి పేరు ఉంది. ఈ క్రమంలో రవీందర్ రెడ్డి స్టేషన్ నుంచి పారిపోవడం వెనక పోలీసుల హస్తం ఉన్నట్లు ప్రచారం నడిచింది. రవీందర్ రెడ్డి పారిపోవడాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎస్పి హర్షవర్ధన్ రాజు పై చర్యలకు ఉపక్రమించింది. దీంతో ఎస్పీ హర్షవర్ధన్ రాజును బదిలీ చేస్తూ ప్రధాన కార్యాలయానికి రిపోర్ట్ చేయవలసిందిగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశించింది. ఇదే ఘటనలో సీఐ తేజు మూర్తిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. స్టేషన్ నుంచి తప్పించుకున్న. రవీందర్ రెడ్డిని పట్టుకునేందుకు పోలీస్ వ్యవస్థ ప్రత్యేక బలగాలను నియమించింది. ఈ క్రమంలో రవీందర్ రెడ్డిని పట్టుకునేందుకు పోలీసు బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. వర రవీందర్ రెడ్డి తెలంగాణ పారిపోతున్నాడన్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టింది. కర్నూలు- మహబూబ్నగర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో రవీందర్ రెడ్డిని పట్టుకున్నారు. అక్కడి నుంచి కడపకు తీసుకొస్తున్నట్లు పోలీసు వర్గాల సమాచారం. ఇప్పటికే పోలీసులు రవీందర్ రెడ్డిని తమదైన శైలిలో పోలీసులు విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. మొత్తం రవీందర్ రెడ్డిని పోలీసులు వల పనిని పట్టుకున్నారన్న అంశం చర్చనీయాంశమయ్యింది.

# కాలువల పూడికలు తీస్తారు.. కానీ ఎత్తరా.?

## కాలువలపై బండలు తీస్తారు కానీ మూయరా.?



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ మన రాజంపేట పట్టణంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో, ఏదో ఒక రోడ్డులో, ఏదో ఒక సమస్య వస్తూనే ఉంటుంది. దానికోసం గా రోడ్లు పగలగొట్టడం, కాలువలు ఓపెన్ చేయడం, పైపులు పగలగొట్టడం ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. అలా మరమ్మతులు చేయడానికి వచ్చిన సిబ్బంది రోజుల తరబడి, వారాల తరబడి ఆ పనిని చేస్తూనే ఉంటార. ఒకవేళ ఆ పని పూర్తయిన తవ్విన గుంతలను ఓపెన్ చేసిన కాలువ బండలను అలాగే వదిలేసి తిరిగి మూయడానికి కూడా రోజులు, వారాలు, నెలలు కూడా పడుతుంది. ఎక్కడపడితే అక్కడ ప్రధాని రహదారుల్లోనూ, ప్రధాని వీధుల్లోనూ ఉన్న మురికి కాలువలకు పరిశుభ్రం పేరిట కాలువలపై ఉన్న బండలను తొలగించి అందులో ఉన్న చెత్తను ఎత్తి అక్కడే పెట్టేసి తిరిగి వాటిని మోయకుండా అలాగే వదిలేస్తున్నారు. కాలువల నుంచి తీసిన పూడికలను కూడా అక్కడే అలాగే వదిలేసి రోజులు, వారాలు, నెలలు అవుతున్న వాటిని అలాగే ఉంచుతున్నారు. ఎక్కడెక్కడో ఉంటే పెద్ద ఇబ్బంది లేదు. కానీ రాజంపేట పట్టణంలోని ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న చిన్నపిల్లల హాస్పిటల్ అయినా శుభకర హాస్పిటల్ వద్ద, నిత్యం రద్దీగా ఉండే ఆర్పి మార్ట్ వద్ద, ఎంజీఆర్ మాల్ ఎదురుగా ఉన్న పెయింట్ అంగళ్ళ వద్ద, రోజువారి కూలీలు నిత్యం అక్కడే కూలి పని కోసం నిలబడతారు. డ్రైనేజీ వలన కూలీలకు విష జ్వరాలు వస్తే వాళ్ళ కుటుంబం ఇబ్బందులు పడతాయన్నారు.ఇలా పిల్లలు ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే హాస్పిటల్స్, మాల్స్, వాహనాలు తిరిగే ప్రధాన రహదారులలో వద్ద ఇలా ఓపెన్ చేసి పెడితే అవి ప్రమాదాలకు, దోమలకు నిలవ కావా.. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు వృద్ధి చెందకుండా చేయాలి అంటూ నినాదాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు వారి పర్యవేక్షణలోనే ఇలా ఓపెన్ చేసి పూడికలు తీసి మళ్ల వాటిని పట్టించుకోవడం లేదు. ఇలా ఉంటే పరిశుభ్రం ఎక్కడ , దోమల నివారణ ఎక్కడ. ఇందులో మనం ప్రధానంగా చెప్పుకోవాల్సింది చిన్నపిల్లల హాస్పిటల్ అయినా శుభకర హాస్పిటల్ వద్ద ఉన్న కాలువ గురించి. దోమల బారిన పడి విష జ్వరాలతో హాస్పిటల్కు వస్తున్న వారికి అక్కడే ఓపెన్ లో ఉన్న కాలువను చూసి జ్వరాలతో వస్తున్న వారికి మరలా ఇక్కడ దోమలు కరిపించుకొని జ్వరాలతోనే తిరిగి వెళ్ళాలా..? అన్న భయం వేస్తుంది. చిన్న పిల్లలు, మహిళలు ఏదో ఒక వ్యాధి బారిన పడి హాస్పిటల్ కి వస్తూ పోతూ ఉంటారు. హాస్పిటల్ ఎంట్రన్స్ దగ్గరే ఇలా ఓపెన్ చేసి పెడితే అవి వారికి ప్రమాదాలుగా మారవాన్ని ప్రజలు

7లో



# అనాధ వృద్ధులను ఆదుకోవాలి

**ఎస్సై తిరుపాల్ నాయక్**



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అనాధ వృద్ధులను ఆదుకోవాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పాత గండిరోడ్డులో ఉన్న మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అలాగే పండ్లు, స్వీట్లు అందజేశారు. అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని ఎస్సై తిరుపాల నాయక్ తెలిపారు. మనం సంపాదించిన దానిలో కొంతమేర ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక సంతృప్తిని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

**మండల వ్యవసాయ అధికారి: ఈశ్వర్ రెడ్డి**

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు మండల వ్యవసాయ అధికారి ఈశ్వర్ రెడ్డి,శుక్రవారం నాడు మండల పరిధిలోని పాపసాహెబ్ పేట సచివాలయ ఆవరణ నందు ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని సూచించారు.అనంతరం సచివాలయం, రైతు భరోసా, ఆయుష్మాన్ భారత్ సెంటర్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లీనిక్ హిమబిందు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు గిరి, సురేష్, ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ అవేర్నెస్ పై సిబ్బందికి శిక్షణ



కాశినాయన, మేజర్‌న్యూస్: శ్రీ అవధూత కాశినాయన మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి పుష్ప అధ్యక్షతన క్యాన్సర్ అవేర్నెస్ పై వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు.. అనుమానిత కేసులు గమనిస్తే వెంటనే ఆరోగ్య కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు గౌరమ్మ వ్రతం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు 8 వ తేదీ శుక్రవారం నుండి 16 వ తేదీ శనివారం వరకు గౌరమ్మ వ్రతం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా మండలి నిర్వహణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉభయ దారులు పలుకూరి రాధా, బుధవారపు అనిత, మెంట మల్లేశ్వరి, గుడిగుంట్ల సుజాతలు ఉభయ దారులు అన్నారు. .ఈకార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాదుల ప్రసాద్, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్, క్యాషియర్ అచ్చుత రామారావు, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, సుబ్బరాజ భక్తులు పాల్గొన్నారు.

# బిందు సేద్యం.. రైతన్నలకు వరం



పులివెందుల, తొండూరు, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం రైతులు అనుసరించే సంప్రదాయ విధానాల వల్ల ఎక్కువ నీటితో,తక్కువ భూమికి నీరు పారించే పరిస్థితి ఉండేది.దీనివల్ల నీటి వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా ఉంది.దీనికి తోడు తరచూ వర్షాభావ పరిస్థితుల వల్ల చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో,నీటి ఎద్దడితో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ గడ్డు పరిస్థితులను అధిగమించి, సాగునీటి వినియోగ సామర్థ్యాన్ని సమర్థవంతంగా పెంచేందుకు రైతులు బిందుసేద్యం వైపు మొగ్గు చుస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. మండలంలో ప్రధానంగా బావుల ద్వారానే పంటలను సాగు చేస్తున్నారు.దీంతో నీరు పొదుపుగా వాడి ఎక్కువ మొత్తంలో పంటలు సాగు చేస్తున్నారు.సులభ పద్ధతిలో వ్యవసాయం చేసి, తక్కువ ఖర్చు,తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడులు తీస్తున్నారు .తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేందుకు సూక్ష్మ, తుంపర సేద్యం.. లాభాలకు మార్గాన్ని రైతులు నూతన పద్ధతుల వైపు మళ్లుతున్నారు. ఎగుడు, దిగుడుగా ఉన్న నేలల్లోనూ పంటలు పండించవచ్చు. నీరు వర్షంలా పడడంతో వాతావరణం చల్లగా మారి అధిక ఉష్ణోగ్రతల నుంచి పంటను కాపాడుకోవచ్చు.

## అర్ధాంతరంగా నిలిచిన అభివృద్ధి పనులు

**దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**అధికారులతో చర్చించిన డాక్టర్ తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: గత వైకాపా పాలనలో మొదలు పెట్టిన రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. శుక్రవారం రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇఇ) మాధవితో ఆయన వేంపల్లె పట్టణంలో నిలిచిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఏడాది కాలం నుంచి ప్రజలు భూలోకంలో యమలోకం చూస్తున్నారన్నారు. రాజస్థాన్, ఢిల్లీ ప్రాంతాల్లో అప్పుడప్పుడు ఇసుక తుఫాన్ వస్తుంటాయని వింటూ ఉంటాం..కానీ వేంపల్లెలో ప్రతి రోజూ దుమ్ము తుఫాన్ లు వస్తుంటాయని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో దుమ్ము ధూళి వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు.. ఇతర వ్యాధులతో ప్రజలు సతమతం అవుతున్నారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ కు బిల్లులు రాని కారణంగా పనులు నిలుపుదల చేశారన్నారు. ఇటీవల బిల్లులు వచ్చాయని, పనులు పునః ప్రారంభం కాలేదన్నారు. అధికారులు వీటిపై దృష్టి సారించి, పనులు పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి కోరారు. కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెన్నూరు, మేజర్‌న్యూస్ : రెండవ శనివారం దృష్ట్యా మండలంలోని 33,11 కేవీ సబ్ స్టేషన్లలో విద్యుత్ ప్రసారానికి మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు మండలంలోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు.ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నారాయణ సత్యనారాయణ నేత్ర దానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని రంగారెడ్డి వీధికి చెందిన నారాయణ సత్యనారాయణ (61) శుక్రవారం మరణించడంతో ఆయన భార్య పద్మావతి, కుమారుడు సుమన్, కుమార్తె సునంద, కోడలు పుష్ప వల్లి, అల్లుడు రాఘవేంద్రలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం వారికి సమాచారం ఇవ్వడంతో మృతుని ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం నేత్రాలు మట్టిపాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసు పరిమితం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే ఈ బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయంగా అలవరచుకుని అంధ రహిత సమాజం కోసం పాటు పడాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు శివప్రసాద్, బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పురుగుమందుల నమూనాలు ప్రయోగశాలలకు

**మందుల దుకాణాల తనిఖీ**

ముద్దనూరు,మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్రిమిసంహారక మం దుల నమూనాలను సేకరించి, వాటి ని పరిశీలన నిమిత్తం ప్రయో గశాలలకు పంపినట్లు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి వెంక టకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుకాణాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు,నమునాలు సేకరించి ప్రయోగ శాలకు పరిశీలన నిమిత్తం పంపడం జరుగుతుం దన్నారు. దుకాణాల యజమానులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మందులు విక్రయాలను జరపాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి కలిగిన ఉత్పత్తులు ను మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు ఇవ్వాలని తెలిపారు. రైతులు కొన్న వాటికి తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకుని భద్రపరచు కోవాలని కోరారు. పురుగు మందులు నియంత్రణ చట్టం ప్రకారం 1968 ప్రకారం వ్యాపార లావా దేవీలు కొనసాగించాలని డీలర్ల ను హెచ్చరించారు. ప్రతి డీలర్ స్టాకు రిజిస్టర్లు మరియు బిల్లు పుస్తకాలు సక్రమంగా రాసి ఉంచుకోవాలని డీలర్ల ను ఆదేశించారు. స్టాక్ బోర్డ్, ధరల పట్టిక రాసి పెట్టు కోవాలని తెలి పారు. లైసెన్స్ వివరాలు కనపడేలా దుకాణంలో ప్రదర్శించాలని వివరిం చారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

# నేటి నుంచి 68వ రాష్ట్రస్థాయి రబ్బి స్కూల్ గేమ్ క్రీడ పోటీలు

## నిర్వాహకులు శివ శంకర్ రెడ్డి

కమలాపురం మేజర్ న్యూస్ శనివారం నుంచి 68వ రబ్బీ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శివ శంకర్ రెడ్డి తిరుపాల్రెడ్డి అరుణకుమారి తెలిపారు శుక్రవారం వారు మాట్లాడుతూ కమలాపురం పట్టణంలోని డిగ్రీ కళాశాల నందు రాష్ట్రస్థాయి 68వ రబ్బి స్కూల్ గేమ్ క్రీడా పోటీలను ఇక నిర్వహిస్తున్నామన్నారు ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని అన్ని పాఠశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు వారు తెలిపారు ఈ క్రీడా పోటీలో విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయనకు వారు తెలిపారు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు కమలాపురం ప్రాంతంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని వాటిని విజయవంతం చేసేదానికి కృషి చేస్తామని వారు తెలిపారు ఈ క్రీడా అప్పట్లో పాఠశాల స్థాయిలో క్రీడాకారులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం 14వ వార్డు పరిధిలోని హెచ్.పి. గ్యాస్ వద్ద రూ.11.90 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరుకాగా స్థానిక టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పూలమాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ వైకాపా పాలనలో మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా గుంతలు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల మున్సిపాలిటీలో నిధులు ఖాళీ అయ్యాయని విమర్శించారు. మదనపల్లి మున్సిపాలిటీ పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి జనరల్ ఫండ్స్ తగినన్ని నిధులు మంజూరు చేయాలని కోరుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, చైర్‌పర్సన్ వి.మానూజా రెడ్డి, మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి,టిడిపి నాయకులు నాగూర్ వలి, షంషీర్, గిరీష్ కుమార్, గురునాథ్ యాదవ్, భాస్కర్, రాజేష్, బాబా, మంజునాథ్ పాల్గొన్నారు.

## పంజం అమర్నాథ్ రెడ్డి మృతి బాధాకరం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట తంబిళ్ళవారిపల్లె వైసిపి సీనియర్ నాయకులు పంజం సందీప్ రెడ్డి తండ్రి అమర్నాథ్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని తాజా మాజీ ఎమ్మెల్యే కె శ్రీనివాసులు అన్నారు. ఆయన మృతి చెందిన సమాచారం తెలుసుకున్న వారు ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతి వైసిపి పార్టీకి ఎంతో లోటని వారు అన్నారు. సంతాపం తెలిపిన వారిలో వైసిపి నాయకులు నాయకులు సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచులు హరికృష్ణరెడ్డి ఆర్వి రమణ మల్లు కృష్ణారెడ్డి సుబ్రమణ్యం షఫీ తదితరులు సంతాపం తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో రెండు రోజులపాటు నైపుణ్య సదస్సు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు అంతేన్నా డిజైన్ యూసింగ్ హెచ్ఎఫ్ ఎస్ఎస్ అండ్ యాడ్స్ అంశంపై రెండు రోజుల నైపుణ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భం గా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఆంటినా డిజైన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సదస్సులో నైపుణ్యాలను ఏ విధంగా పెంపొందించుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యఅతిథి ఎన్.బుజ్జి బాబు మైక్రోస్ట్రిప్ అంతేన్నాస్ ఇన్ 5జీ కమ్యూని కేషన్స్ ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్లు డాక్టర్ కె.వి.వరప్రసాద్, డాక్టర్ పి.గంగాధరరెడ్డి అధ్యాపక బృందం ఈసీఈ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### నూతన అధ్యక్షులు రామిశెట్టి శివయ్య



మదనపల్లె, మేజర్‌న్యూస్ : నీరుగట్టువారి పల్లె,రామిరెడ్డి లేఅవుట్ నందు వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ ఎన్నిక జరిగింది. శుక్రవారం ఆలయం నందు జరిగిన సమావేశంలో కమిటి నూతన అధ్యక్షుడిగా రామిశెట్టి శివయ్య, ఉపాధ్యక్షులుగా కాలసోమశేఖర్, రామిశెట్టి సిద్దులయ్య, కార్యదర్శిగా కుండా రమేష్, కోశాదికారిగా బంద గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటి రానున్న మూడు సంవత్సరాలు కాలం పాటు ఆలయ అభివృద్ధికి సేవలు అందించనున్నారు. ఇప్పటి వరకు సేవలు అందించిన పాత కమిటీకి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆలయ అభివృద్ధికి అన్నివిధాలుగాను సహాయ, సహకారాలు అందించిన వారిని పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు రామిశెట్టి శివయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా కమిటీ అధ్యక్షులుగా తమకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులందరి సహాయ,సహకారాలతో భక్తులతో సమన్వయం చేసుకొని దాతలను కలుపుకొని ఆలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు రవి సిద్దు మాట్లాడుతూ తాము సమర్థవంతంగా ఆలయ అభివృద్ధికి సేవలు అందించడానికి సంపూర్ణ సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. నూతన కమిటీకి తమ సహకారాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వామి వారి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు,దాతలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థకు 14 సీట్ల మినీ వ్యాన్ బహుకరణ




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థకు ఏపీ తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కైలాష్ కాంత్, బి.కొత్తకోట మానవత సంస్థ అధ్యక్షులు కృష్ణారెడ్డి వెలుగు సంస్థకు శుక్రవారం విచ్చేశారు. వీరికి సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా కైలాష్ కాంత్ దివ్యాంగులను ప్రేమతో పలకరించి,ప్రత్యేక పాఠశాల తరగతి గదులను పరిశీలించి వారి ప్రత్యేక విద్యనీ,బోధన విధానాన్ని గురించి తెలుసుకుని పిల్లల వసతి గదులను కూడా పరిశీలించారు. వెలుగు వృద్ధాశ్రమాన్ని పరిశీలిస్తూ వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారిచే వెలుగుకు బహుకరింబడిన 14 సీట్స్ కలిగి ఉన్న వ్యానును తనచేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి సంతోషపడ్డారు. ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు 2007 సంవత్సరం నుండి ఎన్నో సహాయ,సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. ఆనంతరం కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కైలాష్ కాంత్ మా సంస్థకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులకు వృద్ధుల అవసరార్థం వ్యానును అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కైలాష్ కాంత్ మాట్లాడుతూ నేను ఎన్నో సేవ కార్యక్రమాలు చూశాను గానీ,ఇలాంటి విశిష్టమైన సంస్థ మరెక్కడా లేదని తెలిపారు. ఇందులో భాగంగా కైలాష్ కాంత్ కృష్ణారెడ్డిని శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత, వార్డెన్ స్వీటీ, సిబ్బంది, చిన్నారులు మరియు వృద్దులు పాల్గొన్నారు.

## మామిడి రైతులుకు సలహాలు సూచనలు పాటించాలి

### ఉద్యాన అధికారి జయభరత్ రెడ్డి



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి రైతు సేవా కేంద్రంలో వంతాటిపల్లి, ఎస్ రాజంపేట, జ్యోతి, పొన్నవోలు గ్రామాల పరిధిలో మామిడి రైతులకు ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పూత సమయంలో నవంబర్ డిసెంబర్ మాసాలల్లో పాటించవలసిన చర్యల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా మామిడిలో ఒకేసారి పూత రావటం కోసం నవంబర్ డిసెంబర్ నెలలో 13 -0-45ఏ7 గ్రాములుం1.5 గ్రాముల జింక్ం1 గ్రాముల బోరా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లు అయితే మంచి పూత పొందవచ్చు. తేనెమంచి పురుగు నివారణకు పూమొగ్గ దశలో పిచికారి చెయ్యాలి. ఈ కార్యక్రమంలో చెన్నై వారి సారథ్యంలో తీసుకొచ్చిన టెక్నాలజీని పరిచయం చేస్తూ మామిడిలో అధిక దిగుబడుల కోసం ఈ టెక్నాలజీ ఉపయోగపడు తుందని తెలిపారు. కాండం తులచి పురుగు నివారణ చర్యలు గురించి తెలి పారు. డ్రిప్ పరికరాల రాయితీ పైన ఇవ్వబడుతుందని రైతులకి ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండలం రైతులు కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది శ్రీనాథ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి సభ్యత్వం విజయవంతం చెయ్యాలి



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని పందిళ్ళ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలి సూచన మేరకు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని పందిళ్ళపల్లి గ్రామంలో విజయవంతం చేయాలని మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ అన్నారు సందర్భంగా యనమల మదనమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2024-26 సంవత్సరం గాను తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను భారీగా భారీగా సభ్యత్వం నమోదు చేయించాలన్నారు సభ్యత్వం పైన ఉపయోగాలు వంద రూపాయలుతో సభ్యత్వం తీసుకోవడం వలన 5 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చునని, అలాగే వెనకబడినకార్యకర్తల పిల్లలకు విద్యాపరంగా ఆర్థిక సాయం చేయడం, మరెన్నో ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. ఇప్పటికే రాయచోటి నియోజకవర్గంలో సభ్యత్వాలపరంగా లక్కిరెడ్డిపల్లి మండలం మొదటి స్థానంలో ఉండడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలంలో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల చేత ప్రభుత్వ కార్యక్రమాలను నమోదు చేసి గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి వెంకటరమణ, పాలెం ధనంజయ, సుబ్బారెడ్డి, షేక్ కాజా, శ్రీనివాసరాజు, భాస్కర్ రెడ్డి, అమానుల్లా, జయచంద్ర,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయండి : ఎంపీపీ





పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సభ భవనం నందు ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొనలేదు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి కూడా మండల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనక పోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వాలు, పదవులు శాశ్వతం కాదని మండల అభివృద్ధి తమ ధ్యేయమని మండల అధికారులకు తెలియజేశారు. విద్యుత్, త్రాగునీరు సంబంధించి మండలంలో సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. త్రాగునీటి విషయంలో ఇప్పటికే మండల వ్యాప్తంగా 35 లక్షల రూపాయలు మండల గ్రాండ్‌లో ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. మండల వ్యాప్తంగా 54 దొంగ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు ఒక సర్వే నెంబర్ కు బదులు మరొక సర్వే నెంబర్లు చట్టానికి విరుద్ధంగా విద్యుత్ అధికారులు బిగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సెంట్లు కలిగిన వ్యక్తికి కూడా ట్రాన్స్ఫార్మర్ బిగించడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మండల వ్యాప్తంగా 42 గ్రామాలకు స్మశానవాటిలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. అనంతసముద్రం సర్వేనెంబర్ 139 లో 2.77 సెంట్లు ఎస్సి కులంకి చెందిన వ్యక్తిది భూమి ఉండగా అగ్రవర్ణాల వారు ఆక్రమించుకోవడం ఏంటని రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. అనంతరం అంగన్వాడి డిప్యూటీ సిడిపిఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 25 అంగన్వాడి సెంటర్లకు మరుగుదొడ్లు నిర్మించు కోవడానికి నిధులు మంజూరు అయ్యాయని మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి సుధీష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సిబ్బంది కొరతగా ఉన్నా కూడా ఉన్న సిబ్బందిని ప్రజా పరిషత్ అధికారులు వాడుకోవడం వల్ల పశుసంవర్ధక శాఖలో పనులు చేయడానికి ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. తదుపరి మండల సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు కచ్చితంగా తమ తమ శాఖలపై సమగ్ర సమాచారంతో సభకు హాజరు అవ్వాలని ఎంపీపీ తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ విద్యా శాఖలో అపార్ యూనిక్ కార్డ్ సర్వేలో మండలాన్ని ప్రథమ స్థానంలోకి తీసుకువచ్చిన మండల విద్యాశాఖ అధికారులకు ఎంపీడీవో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయ శ్రీ, వైస్ ఎంపీపీ జై శంకర్ నాయుడు, భోగ వెంకటసుబ్బమ్మ, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారులు నాగా తిరుమలరావు, చక్రధర్ రాజు, మండల అగ్రికల్చరల్ అధికారి శ్రీకర్, వైద్యాధికారి డాక్టర్ మనోజ్ చంద్ర, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు, అంగన్వాడి సూపర్వైజర్లు జయలక్ష్మి, నిర్మలాదేవి, మణెమ్మ, మండల పరిధిలోని ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది అటవీ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ ఆధార్ సెంటర్ మూత పట్టించుకోని అధికారగణం



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలో ప్రభుత్వ ఆధార్ సెంటర్లో పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆధార క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలకు ఆధార్ కష్టాలు లేకుండా అప్ డేటింగ్ ప్రాసెస్ జరుగుతూంటే చిట్వేలి మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజలకు కష్టాలు తప్పడం లేదు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు కచ్చితంగా ఆధార్ తప్పనిసరి పింఛన్ పొందాలన్నా ఆధార్ అప్డేట్ హిస్టరీ కావాలి. వారం రోజుల నుండి చిట్వేలి సచివాలయ పరిధిలోని ఆధార్ సెంటర్ పనిచేయకపోయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అందువలన ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడు తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు సమస్యను వారి దృష్టికి తీసుకుపోయినప్పటికీ చలనం కనిపించకపోవడం సమస్య పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది వేలు సచివాలయ పరిధిలోని ఆధార్ సెంటర్‌ను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ దృష్టి కైనా తీసుకువెళ్లడం జరుగుతుందని ప్రజలు తెలియజేయడం జరిగింది.

# సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

## ముక్కా వరలక్ష్మి



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో ఐదు మండలాలలో చక్కటి స్పందన లభిస్తున్నదని రైల్వేకోడూరు టిడిపి నాయకులు ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం రాఘవ రాజుపురం టిడిపి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో టిడిపి సభ్యత నమోదుకు ప్రజలు నీరాజనాలు గుప్పిస్తున్నారని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి కూడా కృషి చేస్తామని ఆమె అన్నారు. గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఒక ప్రత్యేకత సంతరించుకున్నదని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ అద్భుతమని అన్నారు. ఇటీవల జరిగిన మంచి ప్రభుత్వం పైప్రజలలో విశేష స్పందన లభించిందని పల్లె పండుగ కార్యక్రమాలకు ప్రజలు ఎంతో అభిమానాన్ని తమ కుటుంబంపై చూపిస్తున్నారని పూర్తి స్థాయిలో ఐదు మండలాలలో అభివృద్ధిని పరుగులు తీయిస్తామని అన్నారు. ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటూ అందరి శ్రేయస్సుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. దళితబడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేస్తామని ఇప్పటికే తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వంకై పాటుపడుతున్నామని ఆమె అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి, రమణారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాజశేఖర్, చంద్ర పాల్గొన్నారు.

# కురిజల చెన్నకేశవస్వామి ఆలయ భూములు స్వాధీనం



రామసముద్రం మేజర్‌న్యూస్ మండలంలోని కురిజల గ్రామంలో వెలసిన పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన వివాదాస్పద భూములను స్వాధీనం చేసుకున్నట్లు దేవదాయ శాఖ ఈఓ రమణ తెలిపారు. సర్వే నెంబర్లు 52/14లో 1.60సెంట్లు 57/25లో 22సెంట్లు, 52/10 లో 18 సెంట్లు, 41/4 లో 8 సెంట్లు 52/3లో 7 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకున్నా మని,వీటికి త్వరలో లీజు వేలం నిర్వహించి వచ్చిన ఆదా యాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఈఓ తెలిపారు. ఈ భూము లన్నింటిని, రెవెన్యూ అధికారులు, ఎస్సై వెంకటసుబ్బయ్య సమక్షంలో పంచనామా చేసినట్లు ఈఓ రమణ తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశికుమార్, డిప్యూటీ తాహశీల్దార్ నారాయణస్వామి, ఏఎస్ఐ హిమా చలపతి, రెవిన్యూ సిబ్బంది, మాజీ జడ్పీటీసీ మునివెంకటస్వామీ, దొడ్డి పల్లె ఆనంద, మాజీ జెడ్పిటిసి శివశంకర్, రాజేష్, మాల మహానాడు అధ్యక్షుడు క్రిష్ణప్ప, చెంగారెడ్డి, నాగరాజ, శంకర, కురిజల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గేటు వసూలుపై చిరువ్యాపారులకు సందిగ్ధం అవసరం లేదు : ఎమ్మెల్యే



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎన్నికల హామీలలో భాగంగా మదనపల్లి మున్సిపల్ పరిధిలోని తోపుడు బండ్లు, రైతు ఉత్పత్తుల అమ్మకానిపై 40 రూపాయల గేటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని, అయితే కొందరు తోపుడు బండ్లపై స్థిరంగా షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్న వారు ట్యాక్స్ చెల్లించక తప్పదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలు,రైతులు తోపుడు బండ్లు,తలపై బుట్టలు పెట్టుకొని అమ్ముకునే వారికి మాత్రమే గేటు వసూలు మినహాయింపు వస్తుందని, మిగిలిన వారు తప్పక మున్సిపల్ గేటు చెల్లించి సహకరించాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.ఏ.మస్తాన్,రాటకొండ శ్రీనివాసులు నాయుడు, జెసిబి మధుసూదన్ రెడ్డి, బీదం గురునాథ్ యాదవ్, నాగార్జున బాబు,నవీన్ చౌదరి, వేమయ్య, ఆరేటి వాసు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం సభకు భారీగా తరలిరండి

బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : హిందూ దేవాలయాలను హిందూ సంస్కృతిని సనాతన ధర్మాన్ని అన్య మతస్తుల ఆక్రమాలకు దౌర్జన్యాలకు గురికాకుండా దేవాలయాలన్నింటిని ప్రభుత్వము నుండి విముక్తి చేయించడానికి మరియు హిందువులే ఈ దేవాలయాల నిర్వహణ చేపట్టడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి హిందువు ఇంటికి ఈ విషయాన్ని చేరవేయాలని విశ్వహిందూ పరిషత్తు నిర్ణయించింది. ఈ విషయంపై బాధ్యతా యుతముగా ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాల్గొని తప్పకుండా తమ వంతు కృషిచేసి మన దేవాలయాలను రక్షించుకొనే బాధ్యత మన చేతుల పైననే ఉండేదుకు ప్రతి హిందువు బాధ్యత యుతంగా జయప్రదం చేయవలయునని, ఈ కార్యక్రమం దేశంలో ప్రతి మండలము ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ద్వారా హిందువులని ఒక్క తాటి మీద తీసుకు వచ్చి జనవరి 5, 2025 నాడు ఛలో హైందవ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ భాను ప్రకాష్,కండ కార్యవాహ రెడ్డప్ప,ఎస్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు కేశవ స్వామి,గోపాల్,బిజెపి నాయకులు గోరంట్ల రమేష్,శీలం రంగా, ముకుంద, జనసేన పార్టీ కిరణ్ రాయల్,ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
09 నవంబర్ 2024

# ఈకొత్తపల్లిలో పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు, జర్మనీ టీం సభ్యులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో అరటి రైతులను జర్మనీ నుండి వచ్చిన రెహమాన్, సెల్వి నబూరస్, పులివెందుల అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శివరామకృష్ణ, సునీల్, రేష్మ కలిసి ప్రకృతి వ్యవసాయం ఎలా చేస్తున్నారన్నది అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రసాయన రైతులను కూడా అడగగా రసాయన వ్యవసాయం చేయడం వల్ల అధిక పెట్టుబడులు రసాయనాలు విచ్చలవిడిగా వాడడం వలన భూ సారాన్ని కోల్పోవడం భూమి గట్టి పడి పోతుందని రైతులు అన్నారు. దిగుబడిలో పోటీ తత్వం ఎక్కువైపోయి రసాయన వ్యవసాయం చేయడం వల్ల వాతావరణం ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని రైతులన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని చేయాలంటే డెమోగా కొంత భూమిని రైతులతో రీ చేర్చ్ ప్లాట్లు చేస్తామని శివారెడ్డి అన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ అరిటిని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘనద్రవ జీవామృతాలతో పండించుకోవచ్చని అలా చేయడం వల్ల భూమి సారవంతం పై మంచి నాణ్యమైన పంటలు పండించుకోవచ్చని అన్నారు. వచ్చిన జర్మనీ వారు అరటి పంటలను మొక్క నుండి కాయలు వేర్లు వాటి యొక్క సాంద్రతను పొలాలను, రసాయన వ్యవసాయం చేస్తున్న పొలాలను వాటి మధ్య వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు తగు కొన్ని సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జర్మనీ టీం రెహమాన్, సేర్వి నబూరస్, పులివెందుల అకాడమీ నుండి శివారెడ్డి,సందీప్, సోహెల్, పులివెందుల అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శివరామకృష్ణ, సునీల్, రేష్మ ప్రకృతి వ్యవసాయ విభాగంప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుభాని బీ, రామచంద్ర, ప్రవీణ, రవీంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా వేదికను పరిహాసం చేయడం ఎమ్మెల్యే మాధవి రెడ్డికి తగదు

## నగర కార్పోరేటర్ల మండిపాటు




కడప సిటి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజావేదిక లాంటి సమీక్ష సమావేశాన్ని రసాభాస చేసి అపహాస్యం చేయడం ఎమ్మెల్యే మాధవి రెడ్డికి తగదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేటర్లు శ్రీలేఖ,మేసా ప్రమీల, రాణి మహిళా నాయకురాళ్ళు టిపి వెంకట సుబ్బమ్మ,పత్తి రాజేశ్వరీ, మరియమ్మలు అన్నారు శుక్రవారం నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత గురువారం మునిసిపల్ కార్పొరేషన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మహిళలకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గు చేటన్నారు. గతంలో జరిగిన సమావేశంలో ఒక మహిళ మొదటి సారి కడపలో ఎమ్మెల్యేగా గెలిచిందని తాము ఎంతో గౌరవం ఇచ్చి వేదిక పై సన్మానం కూడా చేశామన్నారు. అదంతా మరచి పోయి కేవలం వైఎస్సార్‌సీపీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకుని ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు గత సమావేశంలో ఒక మహిళా కార్పోరేటర్‌ను అవమాన పరిచిన సంగతి మరచి పోయారా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అప్పుడు మహిళలను గౌరవించాలనే విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు అంతే కాకుండా తమ పార్టీ కార్పోరేటర్లను బెదిరించడం, మర్యాద లేకుండా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు ప్రోటోకాల్ విషయంలో ఎమ్మెల్యే చెబితే తెలుసుకొనే స్థితిలో తాము లేమన్నారు ఎందుకంటే మాధవి రెడ్డి కంటే ముందు నుంచే తాము రాజకీయాల్లో ఉన్నామని చెప్పారు. సమావేశాన్ని గందరగోళం చేసి తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకొని రచ్చ చేయడమే ఎమ్మెల్యే కున్న ప్రధాన ఎజెండా అని మండిపడ్డారు గత 14 సంవత్సరాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి కూడా నగరాన్ని నిర్లక్ష్యం చేశారని నిప్పులు చెరిగారు టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కడపలో కనీసం రోడ్లు, డ్రైనేజీ కాలువలు కూడా వేయలేదని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, టిడిపి ప్రభుత్వానికి కడప పై కక్ష ఎందుకని ప్రశ్నించారు.నగర అభివృద్ధి మీద తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు అసలు టిడిపి ప్రభుత్వం కడపలో చేసిన ఒక్క అభివృద్ధి పనిని చూపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని అన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ పై అవాకులు చవాకులు పేలడం మంచిది కాదన్నారు ఎమ్మెల్యే పదవి అంటే దౌర్జన్యం చేయడం కాదని అందరికీ ఆదర్శంగా, ఓర్పుగా, సహనం కలిగి ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని హితవు పలికారు. సమీక్షా సమావేశం అంటే తెలుగు దేశం పార్టీ మీటింగ్ కాదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమావేశంలో రచ్చ చేసేందుకే కార్యకర్తలను వెంటేసుకొని వచ్చారని ఆరోపించారు. ఈ సమావేశంలో వల్లూరు నారాయణమ్మ, సావిత్రమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లను కరువు మండలంగా ప్రకటించాలి

## సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి- సిపిఎం డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ పోరుమామిళ్ళను కరువు మండలంగా ప్రకటించాలని, వెలుగోడు నుండి పోరుమామిళ్ల చెరువుకు సాగునీరు వెంటనే అందించాలని, ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని, జీబీనగర్ కాలనీవాసులకి ఇంటి పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ట్రూ అఫ్ చార్జీలను తగ్గించాలని పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఎం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 100 రోజులు పైబడి పరిపాలన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ ఉన్నాడని, ఈరోజు కడప జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు భారీగా పడ్డాయని, కానీ రాయలసీమ కరువు ప్రాంతంగా ఉందని రాయలసీమ మండలాలలోని పోరుమామిళ్ల మండలాన్ని కరువు ప్రాంతా మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల మండలంలోని అన్ని గ్రామాలలో ఏ చెరువులో కూడా చుక్క నీరు లేదని ఇప్పటికే రైతులు చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ, అలాగే వెలుగోడు నుంచి పోరుమామిళ్ల చెరువుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే కరెంటు చార్జీలు తగ్గిస్తానని ప్రకటించడం జరిగింది కానీ విద్యుత్ చార్జీలు పెంచేదానికి సిద్ధం కావడం సిగ్గుచేటు వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జి.బి నగర్ కాలనీ వాసులకి గత 15 సంవత్సరాలుగా జీవనం చేసుకుంటున్న వారికి ఇంటి పట్టాలు కల్పించలేదని, అలాగే అక్కడ మౌలిక వసతులు కూడ కల్పించలేదని వారు పేర్కొన్నారు. తదనంతరం డిప్యూటీ ఎమ్మార్వో కు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియా భేగం, సుందరయ్య వరలక్ష్మీ, శ్రీనివాసులు చిన్నయ్య బీబీ ఓబులమ్మ వెంకటలక్షుమ్మ రత్నం రవి, షరీఫ్ గురయ్య రమణయ్య నారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభకు హాజరుకాని గుడిసెల ఆక్రమణదారులు



ఖాళీ కుర్చిలతో దర్శిమిస్తున్న గామ రెనెన్యూ సదస్సు

బద్వేల్, మేజర్‌న్యూస్. గోపవరం మండలం పి.పి. కుంట సమీపంలో సర్వేనెంబర్ 1562 ప్రభుత్వ స్థలంలో దాదాపుగా 15 ఎకరాలలో 600 గుడిసెలు వేసి ఆక్రమించారని గోపవరం ఎమ్మార్వో త్రిభువన్ శుక్రవారం ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అక్రమంగా గత కొద్దిరోజుల కిందట గుడిసెలు వేశారని . వారిలో స్థానికులుగా ఉన్నవారికి న్యాయం చేయాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం గుడిసె లు వెసిన వారి వద్దకు వెళ్లి స్థానిక రెవెన్యూ అధికారులు దండోరా ద్వారా శుక్రవారం పిపిగుంట ఎంపీపీ స్కూల్ నందు గ్రామసభ ను నిర్వహిస్తున్నామని గుడిసెలు వేసుకున్న వారిలో స్థానికత కలిగిన వారు వారి సంబంధించిన ఆధారాలు తీసుకొని అర్జీ రూపంలో అధికారులకు ఇవ్వాలని వాటిని పరిశీలించి నిరుపేదలైన వారందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని దండోరా వేయించామన్నారు. శుక్రవారం పిపి కుంట గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నందు ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు గోపవరం మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినప్పటికీ ప్రభుత్వ స్థలంలో ఆక్రమించి గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులు గ్రామ సభలో ఉన్న రెవెన్యూ సిబ్బంది కి ఎ ఒక్క లబ్ధిదారులు రాలేదని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా గుడిసెలు వేసిన వారిలో స్థానికులు లేకపోవడంతోనే వారు ఈ గ్రామసభను సద్వినియోగం చేసుకోలేదని రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది అదేవిధంగా ప్రజాప్రతినిధులు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# అనాధ మహిళా శవానికి అన్నీ తామై అంత్యక్రియలు

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో జ్యోతి (50) అనే మహిళ అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు బందువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం 05:00 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసడెంట్ మునీంద్రా, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వె,సుమన్ బాబు,సురేష్,శ్రీరామ్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతాంగానికి సాగునీరు అందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన మ్యాప్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. రైతుల కు అందించే సాగునీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి రైతులకు మేలు జరిగేలా అన్ని పంటలకు నీరు అందేలా చూడాల న్నారు. జిల్లాలోని భారీ,మధ్య, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో ఎన్ని టీఎంసీల మేరకు నీటి నిలువ ఉన్నాయని వాటి కింద ఎంత ఆయకట్టు ఉందని సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు ఖరీఫ్,రబీ సీజన్లో ఏ పంటలు సాగు చేస్తున్నారు. వాటి ఉత్పత్తి, మార్కెటింగ్, స్టాక్ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు వ్యవసాయ, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్క రించుకుంటూ వారానికి ఒక సమావేశం నిర్వహిం చుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని త్రాగునీటి వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారుఈ సమావేశంలో కడప, బద్వేలు, జమ్మలమ డుగు,ఆర్డీఓలు జాన్ ఇర్వి న్,చంద్రమోహన్, సాయి శ్రీ, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు,ఆయా మండల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారులకు రబీ సాగుపై శిక్షణా తరగతులు

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ వ్యవసాయ డివిజన్ కార్యాలయం లో శుక్రవారం వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజ ఆధ్వర్యంలో నాలుగుమండలాల వ్యవసాయ అధికారులకు రబీ సాగుపై తరగతులు, సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల అవగాహన పై మాట్లాడుతూ రబీలో పంటల బీమా, పీఎం కిసాన్ ఆధార్ బేస్డ్ పేమెంట్ సిస్టమ్ పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఓపెన్ చేయడం, రైతుల ఈ కెవైసీ, సెల్ఫ్ రిజిస్టర్డ్ రైతుల అర్జీల పరిష్కారం పై చర్చించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పలు అధికారుల సందేహాలు నివృత్తి చేయడం జరిగింది.ఈ పంట నమోదు రైతుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ధ్రువ పత్రాల జారీ, రైతు సేవా కేంద్రం ద్వారా ఎరువుల పంపిణీ, పంట కోత ప్రయోగాల నిర్వహణ పై శిక్షణ మరియు ప్రగతిని సమీక్షించడం జరిగింది. పంటల దిగుబడి ఎప్పటికప్పుడు ఈ కార్యాలయానికి నివేదించాలి. రబీపంటలసాగు, తెగుళ్ళ, పురుగులు, సస్య రక్షణ చర్యలు పై కూలంకశంగా చర్చించడం జరిగింది. గ్యాప్ పొలం బడి, గ్యాప్ పొలం బడి, ఇన్డ్ గ్యాప్ సర్టిఫికేషన్‌ల ప్రయోజనాలు, ప్రోటో కాలుపై వివరించటం జరిగింది. భూసార, సాగు నీటి పరీక్ష ప్రాధాన్యత గురించి రైతులకు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం,కలుగు ప్రయోజనాలు వివరించటం జరిగింది. పాడిపంటలు మాస పత్రిక సబ్క్రిప్షన్ లక్ష్యం పూర్తి చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ట్రై కోడర్మ విరిడి, సుడోమోనాస్ ఫ్లోరి సెన్స్ వంటి జీవ సంబంధ తెగుళ్ళ మందుల వినియోగం పెంచాలి, డెమోలు నిర్వహించి రైతులకు అవగాహణ కల్పించడం ఎంతో అవసరం అని తెలిపారు..కిసాన్ డ్రోన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలి. ఆత్మ ( వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కింద ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయాలి.. వినూత్న వ్యవసాయ పద్ధతుల అయినా డ్రం సీడర్ వరి,శ్రీ వరి, సగుణ



రైస్ టెక్నిక్, ఏటీఎం మోడల్,5 అంతస్తుల మోడల్ వంటివి ఏర్పాటు చేసి రైతులకు అదనపు ఆదాయం సమకూరేలా చూడాలి. ఖాళీ భూముల సాగు ప్రణాళిక సర్వే నెంబర్ వారీగా తయారు చేసి పంటల విస్తీర్ణం, పంటల సాంద్రతపెంచాలి. రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు రైతులకు అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలు సక్రమంగా అందించాలి. అవసర మైన ఎరువులు అందుబాటులో వుంచడం ప్రాథమిక బాధ్యత అని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నారి బోయిన విజయ శేఖర్, జి.ఓబులేసు కూడ పాల్గొని ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, సూర్య మండలం మోడల్, పెరటి తోటల పెంపకం, వివిధ రకాల కషాయాలు, ద్రావణాలు తయారీ, వాడకం పై వివరించాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిద్ధవటం కే రమేష్ రెడ్డి, అట్లూరు, గోపవరం మండల వ్యవసాయాధికారి రామక్రిష్ణయ్య, నాణ్యత పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారిణి బి. మాధురి, కార్యాలయ సిబ్బంది ఏస్. గై బు వలి, చంద్రకళ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు అవగాహన కల్పించండి.

**వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి.**

**రైతు సేవ కేంద్రం సహాయకుల సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు**

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో శుక్రవారం పులివెందుల వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రం సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రబి పంటలకు సంబంధించి వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 8 పంటలను ప్రధానమంత్రి పసల బీమా యోజన పథకం అమలుకు గుర్తించడం జరిగింది. ఇందులో ప్రధానంగా వేరుశనగ ,శనగ, నువ్వులు ,పెసలు, ఉద్దులు అదేవిధంగా జొన్న మరియు ప్రొద్దుతిరుగుడు పంటలకు సంబంధించి పంటల బీమా ప్రీమియం డిసెంబర్ నెల 15వ తేదీ లోపల ఆయా పంటలకు ఇన్సూరెన్స్ చేపించుకునే అవకాశం ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రైతు సేవ కేంద్రం సహాయకులు మీ పరిధిలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి ఈ పథకాన్ని సద్వినియం చేసుకునేలాగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ సిబ్బంది అందరూ కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు కావలసిన సమాచారాన్ని సలహాలను అదేవిధంగా తక్కువ పెట్టుబడి మరియు అధిక దిగుబడులు సాధించడానికి రైతులు కావాల్సిన సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందజేస్తూ వ్యవసాయ అధికారులు రైతన్న సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు మీ పరిధిలోని రైతులు పండించే పంటలలో చీడపీడలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు, అధిక దిగుబడులు కొరకై పంటల యాజమాన్య పద్ధతులు క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ శనగ, వేరుశనగలుకు విత్తన శుద్ధి తప్పనిసరి అని వాటికి సంబంధించి ట్రైకోడెర్మా, సుడో



నూనాస్ లాంటి సిలింద్ర నాశనం మందులను విత్తన శుద్ధి మరియు పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా పులివెందుల వ్యవసాయ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ రైతులు కావాల్సిన ఎరువులు ,విత్తనాలు సకాలంలో అందజేసి రైతులు అధిక దిగుబడులు సాధించడానికి కావలసిన సూచనలు,సలహాలు పొలం పిలుస్తుంది. కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు రైతన్న సేవలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మరియు శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో గత సీజన్లో బాగా పనిచేసిన సిబ్బందిని ప్రోత్సహించే దిశగా మెరిటోరియస్ సర్టిఫికెట్స్ ఆయా సిబ్బందికి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్లోని మండల వ్యవసాయ అధికారులు రమేష్, నాగలక్ష్మి, చెన్నారెడ్డి, నవంత్ బాబు, రాజేంద్రప్రసాద్ మరియు సునీల్ కుమార్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడపలో కమిషనర్ మనోజ్ రెడ్డి మార్కింగ్ విజిట్

కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్ : కడపలో నగరపాలక సంస్థ కమిషనర్ శుక్రవారం మనోజ్ రెడ్డి మార్నింగ్ విసిట్‌లో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్ మరియు మాసాపేట సర్కిల్ ప్రాంతాలను శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్టీఆర్ సర్కిల్ పరిశీలన: ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పారిశుద్ధ కార్మికుల హాజరు పట్టికను పరిశీలించిన కమిషనర్ అందులో ఇద్దరు కార్మికులు గైర్హాజరైనందున సంబంధిత వివరాలను సానిటరీ సెక్రటరీకి తెలియజేయాలని ఆదేశించారు. అక్కడి పారిశుద్ధ కార్మికులతో మాట్లాడి, వారి విధివిధానాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో ప్రతిరోజూ చెత్త స్వీకరణ మరియు స్వీపింగ్ జరుగునట్లు చర్యలు తీసుకోవాలని, చెత్త పాయింట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చూస్తూ ఉండాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు మాధవి రెడ్డితో కలిసి



ఇంజనీరింగ్ విభాగ అధికారుల సహాయంతో మున్సిపల్ స్టేడియాన్ని సందర్శించారు. స్టేడియం అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# మోటార్ బైక్ దొంగల అరెస్ట్

**రూ.25 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**సీఐ నరేష్ బాబు**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: కష్టపడకుండా వచ్చే డబ్బు కోసం ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తూ వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసి వారి నుండి సుమారు రూ. 25 లక్షలు విలువైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరేష్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ప్రొద్దుటూరు, గుత్తి, గుంతకల్, డోన్, విజయవాడ, ధర్మవరం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్ బస్టాండ్ షాపింగ్ మాల్ హాస్పిటల్స్ పార్కింగ్ ప్రదేశాలలో నిలిపి ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలను సుమారు ఏడాదికాలంగా వరుసగా చోరీలు చేశారని అన్నారు. గురివి రెడ్డి (నంద్యాల జిల్లా), షేక్ చిన్న హాజీ భాష (నంద్యాల జిల్లా) షేక్ ఇమామ్ హుసేన్ (అనంతపురం జిల్లా) బొడ్డు బోయిన నాగేష్ (నంద్యాల జిల్లా) ప్రొద్దుటూరు రోడ్డు లోని రామాంజనేయపురం గ్రామ జంక్షన్ వద్ద ఎస్సై నాగ మురళి సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు తెలిపారు. దొంగలను పట్టుకుని మోటార్ సైకిల్ వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో కృషిచేసిన సీఐ నరేష్ బాబు, ఎస్ఐ నాగమురళి లతో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ, జమ్మలమడుగు డిఎస్పీలు అభినందించారన్నారు.

# వైసీపీ పాలనలో సోషల్ మీడియా కార్యకర్తల పై అనేక దాడులు

**ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్ బాషా**



కమలాపురం, మేజర్‌న్యూస్: గత వైసిపి పాలనలోనే సోషల్ మీడియా కార్యకర్తల పై దాడులు ఎక్కువగా జరిగాయని అవి మరిచి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉంటే ఏమనాలో అర్థం కావడంలేదని ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ భాష తెలిపారు శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను దొంగైతే పొరుగు నమ్మదన్నట్లు" వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడే మాటలు అలా ఉన్నాయనారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు మీరు చేసిన తప్పులు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన , అన్యాయం అని ప్రశ్నించిన వెం టనే పోలీసులతో అరెస్టులు చూపించడం ,లేదా దాడులు చేయించడం ,ఇలా మీకు నచ్చినట్లుగా పొలిసు వ్యవస్థని మార్చుకుని , తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎన్ని రకాలుగా చిత్ర హింసలు చేసారో రాష్ట్ర ప్రజలు ఎవ్వరు మర్చిపోలేదు అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు మీద, లోకేష్,కుటుంబ సభ్యులని కూడా చూడకుండా ఎన్ని అసభ్యకర పోస్టు క్రీయేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసారో మీకు గుర్తులేదా , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైన హోం మినిస్టర్ అనిత మీద చేసిన వ్యాఖ్యలు మర్చిపోయార అని ప్రశ్నించారు ,అధికారం ఉంది కదా అని అడ్మినిస్ట్రేట్ ని ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరు కాదా, రాజన్న రాజ్యం తెస్తాం అని రాక్షస రాజ్యాంగ మార్చింది ఎవరో ప్రజలకు తెలియదు అనుకున్నారా అని తెలిపారు, వైసీపీ 5 ఏళ్ళ అధికారంలో మీరు చేసిన తప్పులు, హత్యలు, దోపిడీలు, సోషల్ మీడియాలో, ఇంకా అలాగే ఉన్నాయి, ప్రజలు వాటిని గమనిస్తూనే ఉన్నారు. అని తెలిపారు గతంలో కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైసీపీ పార్టీ జగన్ మోహన్ రెడ్డి చేసే తప్పులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగానే పోలీసులతో కేసులు పెట్టించడం, ఫోన్ చేపించి బెదిరిచడం ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో దుర్మార్గమైన చర్యలు ఉన్నాయన్నారు, ఆడవారి మీద అసభ్యకర పోస్టు చేసేవారిని, హత్యలు, దోపిడీలు, దాడులు చేసేవారికి మీ పార్టీ ప్రాధాన్యమిస్తుందని ఆయన తెలిపారు అదే తెలుగుదేశం పార్టీ తప్పులు చేసిన వారిని శిక్షిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు, దాడులు చేస్తున్నారు అని మీడియా ముందు అసత్య ప్రచారం చేస్తుంది మీరు కాదా అని ప్రశ్నించారు, అధికారం పోయిన అసత్య ప్రచారాలు చేయడం మంచిది కాదని మరొకసారి తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండల అధ్యక్షుడు లోమడ వాసుదేవరెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్వరుడు, పాచికలాపాడు శేషారెడ్డి, కంచెన్నగారి పల్లె జగన్ మెహన్ రెడ్డి, గంగవరం రామిరెడ్డి, నల్లింగాయ పల్లె రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం సభ సన్నాహక సమావేశం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో జనవరి 05,2025 తేదీన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి సన్నాహక కార్యక్రమాన్ని శుక్రవారం మదనపల్లె సిటిఎం రోడ్డు నందు శ్రీరాజరాజేశ్వరి కళ్యాణం మండపం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి మండలం, రామసముద్రం మండలం సంబంధించి విశ్వ హిందూ పరిషత్,సమరసత సేవ ఫౌండేషన్, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొ న్నారు. ముఖ్య అతిథిగా ఏపి ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ ఎ.వేణు గోపాల్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ,సనాతన ధర్మ పరిరక్షణ కొరకు జరిగే ఈ శంఖారావ సభకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్దఎత్తున హిందువులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం నలుమూలల నుండి వచ్చే ప్రముఖుల సందేశాలను ఆలకించాలని స్పష్టం చేశారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బైసానికిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు స్థానిక లవ థియేటర్ పక్కన ఈరోజు నూతన గృహప్రవేశం చేసిన కంభం నరసింహులు కి బైసాని కిరణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కామిశెట్టి గణేష్, సత్య, పరుచూరి కృష్ణమూర్తి, రావూరి చంగల్ రాయుడు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాలువల పూడికలు తీస్తారు.. కానీ ఎత్తరా.?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నిస్తున్నారు. సరే ఓపెన్ చేసి మర్చిపోయారు అనుకుందాం.. ఈ సమస్యపై ఆ చుట్టుపక్కల వారు రాజంపేట మున్సిపల్ కమిషనర్ గారికి, అధికారులకు తెలియజేసిన వారు స్పందించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేస్తాం అనుకుంటే కమిషనర్ లీవ్ లో ఉన్నాడు. కాంట్రాక్టర్ తో మాట్లాడదాం అనుకుంటే అతను ఎవరు తెలియదని పాపాన పోలేదు. ఎవరికి చెప్పాలో అర్థం కాక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ కార్మికులను అడిగితే కమిషనర్ ను అడగండి అంటారు. ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఉంటే వీటిని ఎవరు తొలగించాలి ఆ పనులు ఎవరు చేయాలి ప్రజలే చేసుకోవాలా ఇక రాజంపేట మున్సిపల్ ఉన్నది ఎందుకు అని ప్రజల నుంచి వ్యతిరేకత భావం వస్తోంది. కాలువల పూడికలు తీసి శుభ్రం చేయాలని అనే ఆలోచన మంచిదే.. కానీ ఇలా తీసిన పూడికను అక్కడే వదిలేసి కాలువలపై ఉన్న బండలను మూయకుండా అలాగే వదిలేయడం పై అంత నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# సచివాలయంలో సిబ్బంది లేక ప్రజల ఇబ్బందులు

లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ లక్కిరెడ్డి పల్లె మండలంలోని మద్దిరేవుల గ్రామ సచివాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వే యర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎనర్జీ అసిస్టెంట్ మొత్తం పైకి ఐదు మంది సిబ్బంది లేరు. వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బదిలీలలో వెళ్ళగా వీరు స్థానంలో మరొకరిని భర్తీ చేయవలసి ఉండగా జిల్లా స్థాయి అధికారులు మరిచారు. అంతకుముందే గ్రామ సర్వేయర్ విధులనుండి సస్పెండ్ కావడంతో తీవ్ర సిబ్బంది కొరత ఏర్పడినది. దీనితో ఈ సచివాలయానికి పంచాయతీ పదిమంది సిబ్బంది ఉండవలసినది పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీసు, వెటర్నరీ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారు. దీనితో సిబ్బంది లేని భారం వీరిపై పడింది. ఉన్న గ్రామ సిబ్బంది రెగ్యులర్ విధులు చేసుకుంటూ అదనపు బాధ్యతలు చేయడంతో ఎప్పుడు ఎవరు సచివాలయంలో అందుబాటులో ఉంటారో ఎవరు ఏ విధులు నిర్వహిస్తున్నారో అంటూ ప్రజలు సతమతమవుతున్నారు. ఖాళీగా ఉన్న స్థానంలో మరొక సచివాలయ సిబ్బందిని నియమిస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలు పింఛన్లు పంపిణీ ఇంటింటికి తిరిగి నిర్వహించేటువంటి సర్వేలు సిబ్బంది కొరతతో చేయాలంటే కష్టతరమవుతుందని ఉన్న సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మండల స్థాయి జిల్లాస్థాయి అధికారిక వర్గం దీనిపై తగు చర్యలు తీసుకొని ఖాళీ ఏర్పడిన స్థానంలో సచివాలయ సిబ్బందిని నియమిస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని గ్రామస్తులు భావిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పైకి మద్దిరేవుల గ్రామంలో భూములు ఆన్లైన్‌లో లేక రైతులు సాగు చేసుకుంటున్న భూముల కు 1బి, అడంగల్ రావడంలేదని, ఒకరి భూములు ఒకరి పేరు పైన గతంలో ఉన్న అధికారులు ఎక్కించడంతో సమస్యను పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శలున్నాయి. రైతులు సాగు చేసిన పంటలకు బ్యాంకులలో లోన్ తీసుకోవాలన్న ఇబ్బందికి గురవుతున్నామని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తగినంత సిబ్బంది లేకపోతే అభివృద్ధి ఎలా**



గ్రామపంచాయతీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మతో ఈ విషయంపై మాట్లాడుతూ గ్రామము అభివృద్ధి చెందాలన్నా తగినంత సిబ్బంది అవసర మన్నరు. ప్రజల అవసరాల నిమిత్తం జిల్లా అధికారులు స్పందించి వెంటనే మా గ్రామానికి సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

# జీవనోపాధి చూపాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న దివ్యాంగ జంట



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ ఓ దివ్యాంగ(మూగ) నిరుద్యోగ దంపతులు చదువుకొని తమ కాళ్ళపై తాము నిలబడాలని ఆర్థిక స్తోమత లేని ఎంతోమందికి దారి చూపిన మంచి ప్రభుత్వం ఈ పేద దివ్యాంగ (మూగ) దంపతులకు బతుకుదెరువు చూపించాలని కోరుతున్నారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం పంచాల మర్రి పంచాయతీ చెరువు ముందర మేకల వారి పల్లెకు చెందిన రామిగాని జయ రామిరెడ్డి కుమారుడు వెంకట సుబ్బా రెడ్డి (మూగ) చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం సి.డి గుంట పంచా యతీ, వెజ్ పల్లెకు చెందిన కామసాని లక్ష్మణ రెడ్డి కుమార్తె శారద (మూగ) ఇరువురు దివ్యాంగులు. వీరు కుటుంబ సభ్యులు, పెద్దల అనుమతితో 2024 జనవరి 12 తేదీన రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి ఇరువురు కుటుంబాల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఈ దివ్యాంగ దంపతులు తమ తల్లి తండ్రుల ఆర్థిక పరిస్థితిని గమనించి మమ్ములను కష్టపడి చదివించిన వారిని అవసాన దశలో పోషించుకోవాలని పట్టు దలతో జీవనోపాధి కోసం అన్వేషణ చేపట్టారు. శ్రేయోభిలాషుల సలహాతో కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వినతిపత్రాలు అందజేయనున్నట్లు విలేకరులకు తెలిపారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న దామోదర్ నాయుడు



పెనగలూరు, మేజర్ న్యూస్ పెనగలూరు మండల పరిధిలోని పేరం వారి పల్లి గ్రామానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి దామోదర్ నాయుడు రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి సమక్షంలో లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళాచంద్ర బత్తిన వేణుగోపాల్ రెడ్డి కూటమి పార్టీకి సంబంధించిన తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఫినో పేమెంట్స్‌తోనే విశ్వసనీయ ఆధార్ సేవలు

## దళారులను నమ్మి మోసపోవద్దు ... ఫినో పేమెంట్స్ బ్యాంకు ప్రతినిధి







రాజంపేట, మేజర్ న్యూస్ ఫినో పేమెంట్స్ బ్యాంకుతోనే విశ్వసనీయ మైన ఆధార్ సేవలు పొందవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి భాస్కర్ తెలియజేశారు. కొందరు వ్యక్తులు కక్షపూరితంగా తమపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ శుక్రవారం ఫినో బ్యాంకు సంస్థ ప్రతినిధి భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలు ఆధార్ కార్డు సేవలను సంస్థ నిర్ణయించిన అతి తక్కువ ధరలకే పొందవచ్చునని తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఆధార్ సేవలు విస్తృత పరచాలన్న సత్సంకల్పంతో ముందుకొచ్చిన తమ సంస్థ ఎక్కడ ఎటువంటి పొరపక్షాలకు తావు లేకుండా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తోందని వివరించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థ పై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా తమ సంస్థ సంప్రదించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాము అందించే సేవలకు గానూ అధిక ధరల వసూళ్లకు వసూళ్లకు పాల్పడినట్లు ఎవరైనా రుజువు చేస్తే ఎటువంటి చర్యల కైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పనిగట్టుకుని కొందరు తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నవారు ఒక్కసారి సంస్థకు వచ్చి సేవలు పొందిన ప్రజలను విచారించుకొని తర్వాత ఆరోపణలు చేయాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం చే గుర్తించబడిన తమ సంస్థ విలువలకు కట్టుబడి ఎల్లప్పుడూ విశ్వసనీయతతో వ్యవహరిస్తుందని, ప్రజలు తమ సంస్థ అందించే ఆధార్, ఇతర సేవలను విరివిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త పాల్గొనాలి

## టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు




రాజంపేట, మేజర్‌న్యూస్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్పించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నాడు స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ ముఖ్య నాయకులతో, సభ్యత్వ నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల అండ దండ ఉన్న పార్టీ ఒక తెలుగు దేశం పార్టీని అలాంటి పార్టీలో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా తో పాటు అనేకమంది నాయకులు,కార్యకర్తల అండదండలు ప్రతి టీడీపీ కుటుంబ సభ్యులకు దక్కుతాయని ఆయన తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికి మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని ఆయన తెలియజేశారు. ఇదే విషయాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి రాజంపేట వ్యాప్తంగా భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, భానుగోపాల్ రాజు, కల్లుగీత కార్మిక రాష్ట్ర మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జులు పసుపులేటి ప్రవీణ్‌కుమార్, రెడ్డయ్య, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్, మైనారిటీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.కె కరీమ్, శవనవారిపల్లె వారిపల్లె సర్పంచ్ కోటయ్యనాయుడు పాల్గొన్నారు.

# మైలవరం జలాశయంలో బోటింగ్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డిరెడ్డి

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం ప్రముఖ పర్యట కేంద్రమైన మైలవరం జలాశయంలో నూతనంగా బోటింగ్ జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి శుక్రవారం నాడు ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. కార్యక్రమంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మైలవరం జలాశయం గండికోట ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని గండికోటను దేశంలోనే పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి కి కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, బిజెపి కూటన్ ప్రభుత్వ కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.



# బ్రహ్మంగారిమఠంలో ఆన్లైన్ క్యూఆర్ కోడ్ సేవలు ప్రారంభం

బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమై న జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠం నందు భక్తుల సౌకర్యార్థం మఠంలో జరిగే వివిధ శాశ్వత పూజ లకు అభివృద్ధి పనులకు విరాళాలను శాశ్వత చందాల చెల్లింపులను ఆన్లైన్ చెల్లింపుల్లో భాగంగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా విరా ళాలు,చందాలు చెల్లింపును శుక్రవారం నాడు ఆలయ ఫిట్ పర్సన్ శం కర్ బాలాజీ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆలయ ప్రాంగణంలో నూతన క్యూఆర్ కోడ్ ఛాయాచిత్రాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మఠం నకు విరాళమును చెల్లింపులను సులువు తరువు చేయడం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ పద్ధతిని ప్రవేశపెట్టామని అంతేకాకుండా బ్యాంక్ అకౌంట్ ద్వారా విరాళాలు చెల్లించే భక్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా 30830543596 ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్‌బిఐ 0012672 బ్రహ్మంగారి మఠం బ్రాంచ్ కి చెల్లించగలరని మరిన్ని వివరాలకు 950298 6023 నెంబర్‌ను సంప్రదించగలరని వారు తెలియజేశారు.



# వీఆర్ఓ గుండెపోటుతో మృతి

## మండల రెవెన్యూ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి

వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొట్లూరు గ్రామ పంచాయతీలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న బండి రామ మోహన్ శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు, వల్లూరు మండల తహసిల్దార్ శ్రీవాణి ఆధ్వర్యంలో మృతుడు వీఆర్వో రామ మోహన్ ఆత్మకు శాంతి కలగాలని మండల రెవెన్యూ అధికారులు అందరితో కలిసి మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, డిటి, సర్వేయర్, ఆర్ ఐ సందీప్, మండల పరిధిలోని వీఆర్వోలు, రెవిన్యూ డిపార్ట్మెంట్ సంబంధించిన వారు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ బండి రామ మోహన్ ఎంతో సౌమ్యంగా ఉన్నటువంటి వ్యక్తి అకస్మాత్తుగా మరణించడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని తెలిపారు, అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామన్నారు..



# స్మగ్లర్ అరెస్ట్ ...

## 12 ఎర్రచందనం, దుంగలు, కారు స్వాధీనం



సిద్దవటం మేజర్ న్యూస్ సిద్ధవటం రేంజ్, సిద్ధవటం బీట్ లోని, బద్రి కోన అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు,కారును స్వాధీనం చేసుకొని, స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామని సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి తెలియజేశారు స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు తాము తమ సిబ్బందితో గురువారం రాత్రి సిద్ధవటం బీట్ లోని బద్రి కోన అటవీ ప్రాంతంలో తనిఖీలు చేశామన్నారు కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేసేందుకు కారులో దుంగలను లోడ్ చేస్తుండగా తమ సిబ్బందిని చూసి పరార్ అయ్యారు అని అన్నారు వారిని వెంబడించి దాడులు చేసి స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు అక్కడ లభ్యమైన 12 ఎర్రచనం దుంగలను, కారును స్వాధీనం చేసుకున్నామని అన్నారు పట్టుబడిన స్మగ్లర్లును విచారించగా నా పేరు వెంకటేష్ మాది నెల్లూరు జిల్లా కలువాయి మండలం తిరుమల పాడు గ్రామం అని తెలిపాడని అన్నారు అంతేకాకుండా బెంగళూరుకు చెందిన, హయాజ్ నాకుకారుతోపాటు8 మంది కూలీలను అప్పజెప్పి ఎర్రచందనం దుంగలు తీసుకు రావాలని వెంకటేష్ విచారణలో తెలిపారని తెలిపారు అంతేకాకుండా పరార్ అయిన 8 మంది కూలీల కోసం అటవీ సిబ్బంది విస్తృత గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు పట్టుబడిన ఎర్ర చందనం దుంగల బరువు 274 కిలోలు ఉండగా వీటి విలువ రూ,76,120 చేస్తాయని అన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి వెంకటేష్ ను తిరుపతి కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ బి ఓ పెంచల రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,ఏబి ఓ,హైమావతి, బేస్ క్యాంప్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

# నగరాలు పట్టణాలు హరితమయం కావాలంటే.. టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకం



బద్వేల్, మేజర్ న్యూస్: నగరాలు, పట్టణాలు భవిష్యత్తులో హరితమయం కావాలన్న.. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందాలన్న టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర కీలకం అన్ని బద్వేల్ మున్సిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతటి మహా నగరాలైన పట్టణాలైనా అన్ని విధాల సుందరీకరణగా హరితమయం కావాలన్నా అభివృద్ధి బాటలో నడిచాలన్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంతో కీలకమని ఆయన అన్నారు. ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిని, టౌన్ ప్లానింగ్ అధికారి సతీష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ,ప్లానింగ్ సెక్రటరీ లు పురపాలక పట్టణ ప్రణాళిక మరియుమున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో టిప్పర్ ఢీకొని రాంచంద్రారెడ్డి (65) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. శుక్రవారం పట్టణంలోని న్యూ కాలనీకి చెందిన ఎలక్ట్రికల్ రిటైర్డ్ ఉద్యోగి రామచంద్రారెడ్డి పని మీద స్కూటర్లో నాలుగు రోడ్ల కూడలికి వచ్చి పని ముగించుకుని ఇంటికి పోతుండగా వేగంగా వచ్చిన టిప్పర్ రాంచంద్రారెడ్డిని ఢీకొంది. ప్రమాదంలో రామచంద్రారెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరేష్ బాబు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎగువ రామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల ప్రారంభోత్సవం

### డా.. జి.కాశిరెడ్డి దాతృత్వం స్ఫూర్తిదాయకం



కలసపాడు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల సౌకర్యార్థం జడ్పీహెచ్ఎస్ ఇ.రామాపురం నందు సుమారు రూ.15 లక్షల వ్యయంతో భోజనశాల నిర్మించిన దాత డా?జి.కాశిరెడ్డి దాతృత్వం స్ఫూర్తిదాయకమని ఎంఇవో ఎస్.మస్తాన్ వల్లి, ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తూ, పదవీ విరమణ చెందిన డా.గొంగళ్ రెడ్డి కాశిరెడ్డి సహకారంతో సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాల, ప్రారంభోత్సవాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వలి, రమణారెడ్డిలు మాట్లాడుతూ,వృత్తిరీత్యా ఇతర రాష్ట్రాలలో స్థిరపడినప్పటికీ తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో పేద, మధ్య తరగతి ప్రజల పిల్లలు ఉన్నత విద్యావంతులుగా అభివృద్ధి చెందాలన్న ఒక గొప్ప ఆలోచనతో బృహత్తర కార్యక్రమానికి చేయూత నందించిన దాత కాశిరెడ్డి అభినందనీయుడన్నారు. ఇలాంటి వారు రామాపురం ప్రాంతంలో పుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు.ఈ భోజనశాల నిర్మాణం కారణంగా విద్యార్థులు మట్టినేలపై,చెట్లకింద,వరండాలలో భోజనం చేసే ఇబ్బందులు తొలిగాయన్నారు.ఇలాంటి దాతలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ ప్రాంతాలలోని విద్య,వైద్యం అభివృద్ధికి దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనాఉందన్నారు. దాత డా.జి.కాశిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందాలనే తపనతో ఈ కార్యక్రమానికి సహకారం అందించానన్నారు.భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి,పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు నందిగారి వెంకటసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ వి.నరసింహారెడ్డిలు మాట్లాడుతూ ఈ హాల్ విద్యార్థుల భోజనశాలగానే కాకుండా సమావేశ మందిరంగానూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు గానూ, స్టడీ అవర్స్ నిర్వహించుకొనుటకు ఉపయోగపడుతుందన్నారు. కన్న తల్లిదండ్రులను కూడా కొంతమంది పట్టించుకోకుండా నడిరోడ్డుమీద పడవేసే ప్రస్తుత పరిస్థితులలో తను పుట్టిన ఊరి అభివృద్ధికి ఇంత గొప్ప తోడ్పాటు అందిస్తున్న దాత కాశిరెడ్డి ఔదార్యం వెలకట్టలేనిదన్నారు.ఇదే స్ఫూర్తితో పాఠశాల ఆటస్థలాన్ని అభివృద్ధి చేసి,విద్యార్థులకు ఉపయోగపడేలా తమ సహకారం అందిస్తామన్నారు. తదనంతరం పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు జి.కాశిరెడ్డి, నందిగారి వెంకటసుబ్బారెడ్డిలను హెచ్ యం, ఉపాధ్యాయులు శాలువా పూలమాల,మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య,ఎస్ ఎం సీ ఛైర్మన్ సి.తులసి, రిటైర్డ్ డైటీషియన్ నాలి క్రిష్ణారెడ్డి, ఎస్టీయు నాయకులు, యు.సుబ్రమణ్యం,వాకా చంద్రశేఖర్ బాలరాజు ,బి.సుబ్బారెడ్డి, శేఖర్ బాబు,సత్యనారాయణ, వి.వి.క్రిష్ణారెడ్డి,వెంకటరెడ్డి,ప్రసాద్, మూల రామక్రిష్ణారెడ్డి, దాత బంధువులు పల్లె ఓబుల్ రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, టీచర్ రామక్రిష్ణారెడ్డి,గంగసాని వెంకటరెడ్డి,గొంగళ్రెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, సత్యనారాయణ, బ్రహ్మ రెడ్డి, రవికుమార్,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దాత జి.కాశిరెడ్డి పాల్గొన్నవారికి, విద్యార్థినీ విద్యార్థులందరికీ తిథి భోజనం ఏర్పాటు చేశారు.

# ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టండి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు



కమలాపురం, మేజర్‌న్యూస్ : వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని ప్రత్యేక శ్రద్ధ పెట్టి కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు శుక్రవారం కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాంలో భాగంగా .గండ్లూరు కాలనీలో సందర్శించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు ఈ ప్రాంతంలో గతంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు అధికంగా వచ్చాయని అందుకు కారణం ఇక్కడ నీరు నిలిచి దోమల వృద్ధి ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉంటే అందులో దోమచేరి రోగాలు వెబ్ చెందెందుకు అవకాశం ఉందని దాని అరికట్టాలంటే కుండలలో బాణాలలో నిలువ ఉన్న నీటిని పారబోసి ఆర పెట్టాలన్నారు ఎవరికైనా జ్వరాలు వస్తుంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందిని సంప్రదించి తగిన చికిత్స పొందాలన్నారు ఏఎన్ఎంలు దోమలు మరియు లార్వాను నియంత్రించడానికి తగిన చర్యలు మరియు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . మలేరియా మరియు డెంగ్యూ ఇతర విషపూరిత జ్వరాలు రాకుండా దోమలను నివారించాలని తెలిపారు ఈ ప్రాంతంలో పెద్ద కాలువ ద్వారా నీరు ఎటు పోక ఇక్కడే నిలుచుందని దానిద్వారా దుర్వాసన వస్తూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇందులో దోమ అధికంగా ఉందని రోగాలు పిలవకుండానే వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని అధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమస్య పరిష్కరించి ప్రజల ఆరోగ్యానికి కాపాడాలని తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేస్తున్నాము. ప్రజలు తగిన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వెంకట్ రెడ్డి యుపిహెచ్‌సి డాక్టరు నందకుమార్ సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య హెల్త్ సూపర్వైజర్ కొండారెడ్డి ఇతర ఆరోగ్య సిబ్బంది మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళాభివృద్దే దేశానికి కీర్తి ప్రతిష్టలు

### వీసీ ఆచార్య కే.కృష్ణారెడ్డి



కడప, వైవీయూ, మేజర్‌న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివక్ష చూపకుండా సమాన అవకాశాలు కల్పిస్తే సమాజానికి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. మహిళలపై హింస పై ..సామాజిక చట్టపరమైన అవగాహన" అనే అంశంపై సదస్సు హుమానిటీస్ భవనంలోని మొల్ల సమావేశ మందిరంలో. ఈక్వల్ ఆపర్చునిటి సెల్ కన్వీనర్ ఆచార్య ఎం.ఎం.వినోదిని అధ్యక్ష తన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వైవీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.కె.కృష్ణా రెడ్డిలింగ వివక్షను నిర్మూలించే దిశగా వై వి యు విద్యార్థులు ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోని ఈస్ట్ ఏసియా దేశాలలో మహిళలకు చాలా గౌరవం ఉందన్నారు. మాట్లాడుతూ మహిళలు సమాజానికి శక్తిని, వారు సంతోషంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొ. పి. పద్మ మాట్లాడుతూ బాల్య దశ నుంచే సమానత్వాన్ని పిల్లల మధ్య అలవాటు చేయాలన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు వచ్చాయని వీటిపై అవగాహన పెరగాలన్నారు. వై వి యు పి జి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు పత్రికలలో విద్యార్థినిలు మహిళలపై జరుగుతున్న హింసను చూస్తున్నామని ఈ పరిస్థితి నుంచి మార్పు కోసం విద్యార్థులు సమాజాన్ని చైతన్యం చేయఆ లన్నారు. విశిష్ట అతిథి వక్త తెలంగాణ హైకోర్టు న్యాయవాది, హక్కుల కార్యకర్త వసుధా నాగరాజ్ మాట్లాడుతూ మహిళా ఉద్యమాలు- చట్టాలు అనే అంశంపై మాట్లాడుతూ 1972లో మహారాష్ట్రలో మొదలైన మాత్రాన అత్యాచార సంఘటన నుంచి 2019లో వచ్చిన దిశ సంఘటన వరకు చేసిన మహిళ ఉద్యమాలు, పర్యావసానంగా గురించి కల్పించారు. విద్యార్థినిలు, యువతులు, మహిళలు మౌన నిశ్శబ్దాన్ని వీడాలని ఆకాంక్షించారు. అత్యంత పేద వర్గాలు న్యాయ స్థానం తలుపులు తట్టినప్పుడు వచ్చేపవే నేటి మహిళా చట్టాలని ఉదహరించారు.ఈక్వల్ ఆపర్చునిటి సెల్ఆచార్య ఎం.ఎం.వినోదిని అధ్యక్షత వహించి మాట్లాడుతూ వివక్ష అంతట విస్తృతంగా ఉందని దాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. పీడుతలపక్షమే ఈ విధంగా వసుధ నాగరాజు నిలిచారని తెలిపారు. అనంతరం విద్యార్థుల సందేహా లను హక్కుల కార్యకర్త వసుధ నాగరాజ్ నివృత్తి చేశారు. అనంతరం విశ్వవిద్యాలయం తరఫున వసుధ నాగరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈక్వల్ ఆపర్చునిటీ సెల్ సభ్యులు డాక్టర్ పి.వి వరప్రభాకర్, ఎం.మమత కుమారి, డాక్టర్ గణేష్ నాయక్, అధ్యాప కులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 16న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్



ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ (బ్రహ్మయ్య వర్గం) జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ, జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని ఎర్రన్నకోటాలో ఎమ్మార్పీఎస్ (బ్రహ్మయ్య మాదిగ వర్గం) ఆధ్వర్యంలో 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేస్తూ మా కోరికలు తీర్చమని అనేక ప్రభుత్వాలను కోరిన చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తూ ఎస్సి వర్గీకరణకు అనుకూల వాతావరణం కల్పించడం లేదు ఈ సందర్భంగా ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 16న నిర్వహించే సభను విజయవంతం చేయాలని మాదిగల ఆకాంక్ష కళను ప్రభుత్వాలు సహకారం చేయాలని ఎంతోమంది ప్రాణత్యాగంతో ఉద్యమం ఏర్పడిందని ప్రకాశం జిల్లా ఈదుమూడి లో పుట్టిన ఉద్యమం ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంలో ఎందుకు సాగుతుందని మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలకి ఉందని తక్షణమే ఎస్సీ వర్గీకరణ జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్ కోరుతావుందని సుప్రీంకోర్టు తీర్పును రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని ఎంఆర్పిఎస్ గా కోరుతున్నాం లేదంటే ఢిల్లీ నుండి గల్లి వరకు మాదిగల సత్తాల్సిన అవసరం ఎంతైనా ఉందని తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతోంది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎరుకలయ్య ,రంగనాయకులు ,బెనర్జీ ,నారాయణ ,రామంజి ,రమేష్ ,విద్యార్థి నాయకులు జగన్ ,శ్రీకాంత్ ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సి పి బ్రౌన్ 226వ జయంత్యుత్సవం

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు 'తెలుగు సూర్యుడు' సి పి బ్రౌన్ 226వ జయంత్యుత్సవం, మధ్యాహ్నం 3 గంటలకు అష్టావ ధానం కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు సంచాలకులు ఆచార్య జి.పా ర్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైవీయూ ఇన్‌ఛా ర్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, విశిష్ట అతిథులుగా ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ, విశ్వవి ద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, గౌరవ అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ డా పి.సంజీవమ్మ హాజరుకానున్నారని చెప్పారు. ప్రధానవక్త, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ విద్వాన్ పసుపులేటి శంకర్ 'సి.పి.బ్రౌన్ సాహితీసేవ' అనే అంశంపై ప్రసంగం చేయనున్నారని చెప్పారు కవి, సంగీత అధ్యాపకులు యలమర్తి మధుసూదన్ కావ్య పఠనం చేయనున్నట్లు, సాహితీవేత్త ప్రతాపరెడ్డికి ఆత్మీయసత్కారం చేయనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ అంతరాయాలు లేకుండా విద్యుత్ అందజేయాలి

### ప్రమాదాల నివారణ లక్ష్యంగా సిబ్బంది ముందుకు వెళ్లాలి
### సంస్థ పై వినియోగదారుని సంతృప్తికరస్థాయిని పెంచే విధంగా పనిచేయాలి
### జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంటు

బద్వేల్, మేజర్‌న్యూస్: గ్రామాల పరిధిలో విద్యుత్ అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందజేయాలిఅని వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఎస్ రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొడురు మండలంలోని 33/11 కె.వి పాయలకుంట సబ్ స్టేషన్ శుక్రవారం తనిఖీ చేశారు. సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫారంలను , లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు సూచనలు లి చారు.అనంతరం పోరుమామిళ్ల విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కొడురు మండలాల అధికారులు మరియు సిబ్బందితో పోరుమామిళ్ల సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు.పురవీధులలో పగటిపూట వీధిలైట్లు వెలగకుండా చర్యలు చేపట్టి విద్యుత్ వధ్రా కాకుండా అరికట్టాలని హెచ్చరించారు. వినియోగదారులతో వాట్సఅప్ గ్రూపులను ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించి విద్యుత్ సంస్థపై ప్రజలు సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆదేశించారు.. గ్రామంలోని వార్డులుతిరిగి విద్యుత్ సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేసి అంతరాయలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని సిబ్బందికి తెలిపారు.ఆయా మండలాల సబ్టేషన్ పరిధిలోవోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.లూజు లైన్లను ఎప్పటి కప్పుడు సరిచేయాలని అదేవిధంగాతక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు దేశానికీ వెన్నుముక లాంటి వారు.అని రైతుల



విద్యుత్ సమస్యలపై దృష్టి సారించి వారి సమస్యలు సత్వరమే పరిష్కరించా లన్నారు.రైతుల విద్యుత్ సమస్యలైన ట్రాన్స్ఫార్మర్ ఫీజులు వేయడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం వంటి తదితర పనులు పై వెంటనే స్పందించలనివినియోగదారుడు తమ విద్యుత్ సమస్యలపై వచ్చినప్పుడు క్షేత్ర స్థాయిలోని సిబ్బంది, అధికారులు వారితో మమేకమై మర్యాదపూర్వకంగా వారి విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భరణి కృష్ణ, పోరు మామిళ్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర ఎఇ లు, జేఈలు, అకౌంట్స్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి

### టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో చర్చించిన టిడిపి నాయకుడు ప్రహ్లాద రెడ్డి

కలసపాడు మేజర్ న్యూస్: మండలంలోని తంబళ్లపల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి గ్రామ సమస్యలను వివరించారు .కలసపాడు మండలంలో వ్యవసాయ పరంగా రైతులుచెమటోడ్చి పంటలు చేతికి అందిన సందర్భాలు చాలా బాధాకర మని అదేవిధంగా తంబళ్లపల్లె గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరమన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ పీర, రసూల్, షరీఫ్ అరిఫ్ బాషా, అంజి, బాషా తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు పేకాటరాయుళ్ళు అరెస్ట్

బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండలంలోని మల్లెగుడిపాడు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు బ్రహ్మంగారిమఠం ఎస్.ఐ చంద్రశేఖర్ తెలిపారు.శుక్రవారం వారికి వచ్చిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట ఆడుతున్న స్తావరం పై దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 5210రూ నగదు స్వాదీనం చేసుకోవడం జరిగింది అని తెలిపారు.



# డాక్టర్ ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కోటా సుమన్

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో సంజీవిని మల్టీ హాస్పిటల్ నందుహాస్పిటల్ నందు నేటి నుంచి డాక్టర్ ఎన్టీఆర్ ఉచిత సేవ వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సర్ది వినియోగం చేసుకోవాలని సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కోటా సుమన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ పరిసరాల ప్రాంతాలలోని ప్రజలు ఆరోగ్య సమస్యలు ఏవైనా సంఘటనలు జరిగి వ్యాధుల బారిన పడినప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడే పేద ప్రజలు మా హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచితంగా చూస్తామని ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు హాస్పిటల్ నందు పురిటి పిల్లల స్త్రీలు మరియు గర్భ సంబంధిత వ్యాధులకు మధుమేహం జనరల్ వ్యాధులకు కీళ్లు కండరాలు ఎముకలకు ఆక్సిడెంట్ కేసులను మా హాస్పిటల్ నందు ఇండియా వైద్య సేవ పథకం ద్వారా ఉచితంగా చూస్తామని ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని వ్యాధిగ్రస్తులు సర్దియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా వెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు.

# బాస్ సొసైటీ ఆద్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన సదస్సు

కాశినాయన మేజర్ న్యూస్ : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన కాశి నాయన మండలం లో బలహీనవర్గాల అభ్యుదయ సేవా సంఘం (బాస్)స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాస్ సొసైటీ కార్యాలయం నందు మండల స్థాయి యువతకు కార్యకర్తలకు జాతీయ క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. కాన్సర్ పై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రథమంగా విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అవుతుందని బాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు వివరించారు కలస పాడు , కాశినాయన, బి కోడూరు, పొరుమామిళ్ళ మండలాల పరిధిలోని కో ఆర్డినేటర్ లు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి పరుగులు



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని బద్వేల్ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య , విద్య రంగానికి, రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేద ప్రజలకు విద్యా వైద్యాన్ని దగ్గరకు చేరిస్తే వారి జీవితాలలో వెలుగులు వస్తాయని తప్పకుండా ఐదేళ్లలో దేశంలోని అన్ని రాష్ట్రాలోకెల్లా విద్యా వ్యవస్థ ను నెంబర్ వన్ చేయగల సత్తా ఉన్న నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ఉందని ఆయన పేర్కొన్నారు ఈ మధ్యకాలంలో దేశంలో ఎక్కువగా గుండె జబ్బులు, క్యాన్సర్ రోగాలు వస్తున్నాయి క్యాన్సర్ రోగులను దృష్టిలో పెట్టుకుని క్యాన్సన్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఇంటి వద్దనే ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ లను కొనియాడారు ప్రభుత్వం ఇంకా చాలా మంచి గొప్ప కార్యక్రమాలతో ప్రజలకు దగ్గర కావాలని ఆయన ఆకాంక్షించారు.

# తప్పెట్ల గ్రామ పంచాయితీలో టిడిపి సభ్యత కార్యక్రమం

### మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి



వల్లూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024-2026 రెండు సంవత్సరాల కాలానికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి, టిడిపి నాయకుడు గడికోట సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వల్లూరు మండలంలోని తప్పెట్ల గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాగేశ్వర రెడ్డి స్థానిక టిడిపి నాయకుడు గడికోట సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు ఓటర్లు పాల్గొని టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు, ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా అందిస్తారని సభ్యత కార్డు ఉన్న వ్యక్తి మరణిస్తే చనిపోయిన రోజే అంతక్రియలకు కోసం పదివేల రూపాయలును పార్టీ ఇవ్వడం జరుగుతుందని కార్యకర్తల కుటుంబాలు ఆర్థిక కారణాల దుష్ట పిల్లలు చదువులు మధ్యలో ఆగిపోయిన కార్యకర్తలు త్రీవ అనారోగ్యానికి గురై ఆర్రిక ఇబ్బందులతో చికిత్స తీసుకోలేని స్థితిలో ఉన్న అటువంటి వారికి పార్టీ అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు, అనంతరం టిడిపి నాయకుడు గడికోట సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు టిడిపి పార్టీ ఎల్లవేళలా ఎప్పుడు అండగా నిలుస్తుందని ఉపాధి తదితర అవసరాల కోసం పార్టీ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా టిడిపి సభ్యత్వం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బూతు యూనిట్ ఇన్చార్జిలు, బిట్టి ఆది, నాగేశ్వర్ రెడ్డి, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు వేముల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లో శనివారం 9 వ తేది 33/11 కెవి వేముల సబ్ స్టేషన్ పరిధిలో వేముల టౌన్ ఫీడర్ మరమ్మత్తుల కోసం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉన్నట్లు వేముల మండలం జే.ఈ వాసు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున వినియోగదారులు రైతులు ప్రజలు సహకరించాలి అని కోరారు..